(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

'శీనన్న ఒక బ్రాండ్.. ఆయనకు మద్దతిస్తేనే సమాజానికి మేలు జరుగుతుంది..నాకు తండ్రితో సమానం..ఆయతోనే మా ప్రయాణం.. రాష్ట్ర రాజకీయాలను ఖమ్మం వైపు చూసేలా చేశాడు..రాబోవు రోజుల్లో ఖమ్మం నుండి రాష్ట్ర రాజకీయాలను శాసించబోతున్నాడు..ఆయన పేరు చెపితే చాలు జిల్లాలో చిన్నాపెద్దా అందరూ కేరింతలు కొడతారు..మార్చి5న పాలేరు ఆత్మీయ సమ్మేళనానికి కనీసం 15వేలకు పైగా శీనన్న అభిమానులొస్తారు..మార్చి నెలలోనే లక్షలాది మంది సమక్షంలో ఆయన చేరబోతున్న పార్టీ పేరు ప్రకటిస్తారు..ఆయనపై ఉన్న అభిమానంతోనే రైతు బంధు కన్వీనర్ పదవికి రాజీనామా చేస్తున్నా నాకు తిరుమలాయ పాలెం మండల రైతుబంధు కమిటీ కన్వీనర్గా రైతులకు సేవ చేసే భాగ్యం కలిగించిన స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు సూదన్కు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నా.. వారితో ఎలాంటి విభేదాల్లేవు.. పొంగులేటి మీద ఉన్న అభిమానంతోనే రాజీనామా చేస్తున్నా..ఇక నుండి శీనన్నే మాకు సర్వస్వం..' అంటూ తిరుమలాయ పాలెం మండల రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ మీడియా ప్రతినిధుల ఎదుట తన రాజీనామ లేఖను ప్రదర్శించారు.



# శీనన్న ఒక బ్రాండ్..

**ఆయన బ్రాండ్ను కదిలించడం ఎవరి తరం కాదు..**



- ఆయనకు మద్దతిస్తేనే సమాజానికి మేలు జరుగుతుంది..
- నాకు తండ్రితో సమానం..ఆయతోనే మా ప్రయాణం
- ఆయనంటే మాకు కొండంత అభిమానం..
- రాష్ట్ర రాజకీయాలను ఖమ్మం వైపు చూసేలా చేశాడు..
- రాబోవు రోజుల్లో ఖమ్మం నుండి రాష్ట్ర రాజకీయాలను శాసించబోతున్నాడు..
- ఆయన పేరు చెపితే చాలు జిల్లాలో చిన్నాపెద్దా అందరూ కేరింతలు కొడతారు..
- మార్చి 5న పాలేరు ఆత్మీయ సమ్మేళనానికి కనీసం 15వేలకు పైగా శీనన్న అభిమానులొస్తారు..
- మార్చి నెలలోనే లక్షలాది మంది సమక్షంలో ఆయన చేరబోతున్న పార్టీ పేరు ప్రకటిస్తారు..
- ఆయనపై ఉన్న అభిమానంతోనే రైతు బంధు కన్వీనర్ పదవికి రాజీనామా చేస్తున్నా..
- విలేకరుల సమావేశంలో తిరుమలాయపాలెం మండల రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ వెల్లడి



## పదవుల కన్నా శీనన్నే ముఖ్యం..

తమకు పదవులు ముఖ్యం కాదనీ, శీనన్నతో కలిసి నడిస్తే మరింత మందికి సేవలు చేసే అవకాశం లభిస్తుందన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చావా శివరామ కృష్ణ మాట్లాడుతూ.. తనతో పాటు ఇక్కడున్న వారికి మాజీ ఎంపీ పొంగులేటి తో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. పొంగులేటి స్టాండే మా స్టాండ్ అని అన్నారు. శీనన్న అంటే మాకు కొండంత అభిమానం ఉందన్నారు. ఇప్పటి వరకూ తనకు మీడియా మిత్రులు ఎలా సహకరించారో రాబోవు రోజుల్లోనూ అలాగే సహకరిస్తారని ఆశిస్తున్నానని శివరామ కృష్ణ అన్నారు. పొంగులేటి అనే ఒక మంచి వ్యక్తిని జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతీ ఒక్కరిపైనా ఉందని తాను భావిస్తున్నానని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నిర్ణయించామన్నారు. ఆయనతో నడిస్తే సమాజానికి మేలు చేసిన వాళ్లమవుతామన్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తాను పాలేరు ఎన్నికల్లో పోటీచేసే స్థాయిలో ఆలోచన చేయలేదనీ, శీనన్న ఏది ఆదేశిస్తే దానిని నిర్వర్తించడమే మా కర్తవ్యమని శివరామ కృష్ణ అన్నారు. శీనన్న ఏ పార్టీలో చేరబోతున్నారనే అంశానికి సంబంధించి దాదాపు మార్చి నెలలోనే లక్షలాది మందితో జరిగే భారీ బహిరంగ సభలో శీనన్న స్వయంగా ప్రకటిస్తారని తెలిపారు. కొత్త పార్టీ పెట్టబోతున్నారన్న ప్రచారంపై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఏదైనా శీనన్న స్వయంగా ప్రకటిస్తారని ఆయన తెలిపారు. రేపు(మార్చి5) పాలేరులో జరుగబోతున్న శీనన్న ఆత్మీయ సమ్మేళనంలో కనీసం 15వేల మందికి పైగా శీనన్న అభిమానులు స్వచ్ఛందంగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో ఎలాంటి రాజకీయ విబేధాల్లేవనీ, వారంటే వ్యక్తిగతంగా అభిమానం ఉందన్నారు.

## శీనన్న రాష్ట్ర రాజకీయాలను శాసించబోతున్నారు...

పొంగులేటి శీనన్న ఒక్క ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితం కాదనీ, యావత్ రాష్ట్రానికి ఆయన అవసరం అనీ, రేపటి రోజున ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర రాజకీయాలను శాసించబోతున్నారనీ ఇవన్నీ మీరు చూస్తారని అన్నారు. నేను చెపుతున్న ఈ మాట వందకు వెయ్యిశాతం నిజమని శివరామకృష్ణ మీడియా ప్రతినిధులకు తెలిపారు. శీనన్నకు మద్దతిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. అందుకే ఆయన అడుగుల్లో అడుగు వేస్తామన్నారు. శీనన్న అంటే ఒక బ్రాండ్ ఆ విషయం జిల్లా ప్రజలకు తెలుసన్నారు. నేను కొత్తగా చెప్పేదేమీ లేదనీ, ఆయన పేరు చెపితే ఖమ్మం జిల్లా సరిహద్దు పాలేరు నుండి వాజేడు వరకూ చిన్నా పెద్దా తేడాలేకుండా ఆనందంతో కేరింతలు కొడతారు.. పొంగులేటి పేరు చెపితే చాలు రోమాలు నిక్కబొడుస్తాయి అన్నారు. ఏ సభలో అయినా, సమావేశంలో అయినా శీనన్న డయాస్ ఎక్కి కిందకు దిగడానికి కనీసం గంట సమయం పడుతుందన్నారు. అదీ ఆయనంటే జనానికి ఉన్న ప్రత్యేకమైన అభిమానం అన్నారు. ఇవన్నీ నేను చెప్పే మాటలు కాదనీ, మీరంతా ప్రత్యక్షంగా చూస్తున్నవేనన్నారు. ముమ్మాటికీ ఆయన ఒక బ్రాండ్ అనీ, ఆ బ్రాండ్‌ను కదిలించడం ఎవరివల్లా కాదు..అలా అనుకున్నా అది వారి పొరపాటేనని అన్నారు. రేపు జరుగబోతున్న శీనన్న ఆత్మీయ సమ్మేళనానికి శీనన్న అభిమానులు వేలాదిగా తరలిరావాలని చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు.



